హాయ్ సర్.. శుభోదయం.. నిన్న నేను అభయ సూపర్ కోప్స్ కార్యక్రమానికి హాజరయ్యాను.. చాలా సంతోషంగా అనిపించింది.

నేను గత నోటిఫికేషన్ అప్పుడు, కరీంనగర్ లో ఉచిత శిక్షణ అంటే పరీక్ష రాశాను. కానీ అందులో నేను ఎంపిక కాలేదు. కానీ నేను మెయిన్స్ వరకు వెళ్లాను, కట్-ఆఫ్ లో పోయింది.

ఈసారి నాకు ఈ పరీక్ష రాసినప్పుడు.. ఇదే నాకు ఇంకో అవకాశం అని అనుకున్నాను. నిన్న కార్యక్రమానికి హాజరయ్యాను. చాలా సంతోషంగా అనిపించింది.

నా కుటుంబ విషయానికి వస్తే.. మాకు నాన్న ఉన్నా.. మా అమ్మ ఒంటరిగానే నన్ను, నా చెల్లిని పోషించి చదివిస్తోంది. ఆమె హాస్టల్ లో పని చేస్తూ, నన్ను ఇక్కడ చదివిస్తోంది. ఇలాంటి సమయంలో, నాకిది గొప్ప అవకాశంగా భావిస్తున్నాను.

యూనిఫాం వేసుకోవాలనేది నా కల, మా అమ్మ కల కూడా. మా కుటుంబంలో ఇంతవరకు ఎవరూ మహిళా అధికారి లేరు. కాబట్టి నేను అవ్వాలని మా అమ్మ అనుకుంటోంది. ఈ అభయ ఫౌండేషన్ నాకు తోడైతే నా ప్రయత్నం ఇంకా శులభం అవుతుందని నా కోరిక🙏🙏

ఎదుర్కొంటున్న కష్టాలను ముందు పెట్టాలని లేదు కానీ.. ఆ కష్టాల వల్లనే.. అన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని.. ఇంతవరకు వచ్చానని నేను నమ్ముతున్నాను.

నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు.. చాలా ధన్యవాదాలు సర్. 🙏